విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18, ఆగస్టు 2024

అత్యాచారం చేసిన నిందుతులను వెంటనే ఊరి తీయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: వైద్య విద్యార్థినిల పట్ల రక్షణ కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఏఐవైఎఫ్ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు క్రొత్రిష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంజినేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌కోలకత్తా నగరంలో ఆర్.జికార్ వైద్య కళాశాలలో ఈనెల 9న రాత్రి విధుల్లోని శిక్షణ వైద్య విద్యార్థినిపై లైంగికంగా దాడిచేసి అత్యాచారం చేసి మెడ ఎముకులు విరిచి శరీరంపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి చంపడం జరిగిందన్నారు.కానీ ఇంతవరకు నిందితులు ఎంతమంది దాడి చేశారన్న పూర్తి ఆధారాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ యంత్రాంతం బయట పెట్టకుండా నిందితులను తప్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా వైద్యులు,ప్రజాసంఘాలు, ప్రజలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు ముక్తకంతంగా అత్యాచారం చేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నా..కేంద్ర మహిళా కమిషన్ సైతం ఎలాంటి చర్యలు చేపట్టకుండా కేవలం ఆదేశాలకు మాత్రమే పరిమితమవడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు.భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు అవుతున్న ఇప్పటివరకు ఆ భరతమాత బిడ్డలపై లైంగిక దాడులు అత్యాచారాలు ఆగడం లేదు. కేంద్ర ప్రభుత్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయి కోల్‌కత్త ఘటనపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి, ఆర్‌జీకార్ ప్రిన్సిపాల్‌పై కూడా క్రిమినల్ కేసు నమోదు చేసి, వైద్య విద్యార్థులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసీ చంపిన చోటా కొంతమంది రౌడీ ముకలు ఆధారాలను మాయం చేయాలని చూసే సందర్భంలో అక్కడ స్థానిక హాస్పిటల్ విద్యార్థులు వైద్య విద్యార్థినికి న్యాయం నిరసన తెలియజేస్తుంటే వారిపైన రౌడీలు మూకుముడిగా దాడులు చేసి వందలమంది శిక్షణ పొందుతున్న వైద్య విద్యార్థులపై దాడులకు పాల్పడ్డారన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు వారిని వదిలేసి పారిపోవడంలో ఆంతర్యమేంటని ఆరాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఆ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాల్సింది పోయి సాక్ష్యత్ ఆమే నిరసన తెలియజేస్తుంది ఇక న్యాయం చేసేది ఎవరు? చర్యలు తీసుకునేది ఎవరు? అంటూ ఇలా రకరకాల అనుమానాలతో దేశంమొత్తం ఆందోళన చేపడుతుందన్నారు.అసలు నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని సీపీఐ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాలకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోసీపీఐ, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,నాయకులు గురుస్వామి,తిప్పేస్వామి, నర్సింహులు, దుర్గన్న, నాగరాజు, కుమార్, దినకర్, మాధవ్, జావీద్, అసిఫ్, యోగేంద్ర, ఇషాక్, భాను, మధు, సచిన్ వలి, వీరేష్, రాజు, విఠల్, హరి , మహమ్మద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీయూడబ్ల్యుజే ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గంటౌన్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్‌జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యుజే 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని కళ్యాణదుర్గం పట్టణంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు.నియోజకవర్గ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, లింగప్రసాద్ నియోజకవర్గ గౌరవాధ్య క్షులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు పూజారి మల్లికార్జున టీ సర్కిల్‌లో హాజరై కేక్‌కట్ చేసి, మిఠాయిలు వంచి పెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరు పేద రోగులకు బ్రెడ్లు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 66 సంవత్సరాలుగా జర్నలిస్ట్ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యూనియన్ ఏదైనా ఉందంటే ఏపీయూడబ్ల్యుజే మాత్రమేనని వారు కొనియాడారు. వర్కింగ్ జర్నలిస్టు అక్రిడేషన్, ఇంటిస్థలాలు, పాత్రికేయుల పిల్లల ఉచితవిద్య, తదితర వాటిని అమలు చేసిన వాటిలో ఏపీయూడబ్ల్యూజే పోరాట ఫలితమేనని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిగ్ టీవీ ఇషాక్, 10 టీవీ నరసింహులు,ఈనాడు రమేష్, ఈటీవీ2 తిమ్మరాజులు, ప్రైమ్ 9 సోము, హెచ్‌ఎంటీవీ సుధాకర్, ప్రభుత్వ వైద్య ఆరోగ్యడాక్టర్లు, కళ్యాణదుర్గం పట్టణ ప్రైవేట్ డాక్టర్లు, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత-పల్లె ఉమా-మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: విద్యార్థుల జీవిత కలల స్వప్నాన్ని సహకారం చేయడంలో, రాజకీయ, సామాజిక, సేవా కార్యక్రమాలలో స్ఫూర్తి ప్రదాతగా ప్రజలు, విద్యార్థుల హృదయాలలో పల్లె ఉమా పదులంగా నిలిచి ఉందని శ్రీ బాలాజీ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు, మాజీమంత్రిపల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం పివికేకే ఇంజనీరింగ్‌కళాశాలలో పల్లె ఉమా జయంతి వేడుకలను పురస్కరించుకుని కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథ్‌రెడ్డి,ట్రెజరర్ పల్లె సింధూరలు సేవలను స్మరించుకుంటూ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు, సిబ్బంది, ప్రముఖులు పాల్గొని ఉమకు ఘననివాళిగా అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కళాశాల కరస్పాన్డేంట్ డా.పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ..ప్రతి విజయవంతమైన మగవాడి వెనక ఖచ్చితంగా ఒక ఆడది ఉంటుందనేది అక్షర సత్యమని, నేడు శ్రీ బాలాజీ విద్యా సంస్థలలో వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తూ అనేక రంగాల్లో ఉన్నత స్థాయిల్లో స్థిరపడటానికి పల్లె ఉమా గారి ఎంతో కృషి ఉందని, ఉత్తమ భార్యగా తను నాకు అండగా ఉన్నందునే నేను రాజకీయ రంగం ద్వారా ప్రజలకు సేవచేయటం లోనూ మరియు విద్యా రంగం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుని నిర్మించడం లోనూ రాణించగలిగానని తెలిపారు.కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ "ఒక తల్లిగా తన జీవితాన్ని తీర్చిదిద్దటమే కాకుండా, బాలాజీ విద్యా సంస్థల కరస్పాన్డేంట్‌గా వేలమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన పల్లె ఉమా సేవలు స్మరించుకుంటూ , కళాశాలల అభివృద్ధి, విద్యార్థుల హితాన్ని కాపాడటంలో ఉమా విశేష కృషి గురించి ప్రస్తావిస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు, సమాజంలో పాజిటివ్ మార్పులకు వారు చేసిన కృషి ని ప్రశంసించారు.విద్యార్థులపై వారి అచంచల ప్రేమ, శ్రేయస్సుకు వారు చేసిన కృషిని చెబుతూ పలువురు ప్రసంగించారు. ఈ జయంతి వేడుకలు పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల సాంస్కృతిక వారసత్వాన్ని, విద్యకు అంకితభావాన్ని, సమాజ సేవకు చేసిన కృషిని గుర్తుచేసే కార్యక్రమంగా నిలిచింది.ఈ కార్యక్రమం లో కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి , రిటైర్డ్ ఆర్ ఐ ఓ పల్లె రామకృష్ణ రెడ్డి , ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పీవీకేకే ఐటీ ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, డీన్ డా.సంతోష్ రెడ్డి, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ డా.వైభవ్, శ్రీ బాలాజీ పీజీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా. సుబ్బారావు, డా.మన్మదేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉమా జయంతిని పురస్కరించుకొని శ్రీ బాలాజీ విద్యా సంస్థలలో అన్ని కళాశాలలో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అనాధాశ్రయంలో పల్లె ఉమా జయంతి వేడుకలు

కీ.శే.పల్లె ఉమా 64వ జయంతి వేడుకలను పురస్కరించుకుని

శనివారం కమలానగర్లోని నిరాశ్రయుల ఆశ్రయంలో బాలాజీ బీఈడీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, డైట్ కళాశాల ప్రిన్సిపల్ డా.వీర ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డా.రఘు, పివికెకె పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మునికృష్ణారెడ్డి, ఎంకామ్ విభాగధిపతి జి. శ్రీనివాసరావు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. నిరుపేదలకు పేదల పెన్నిధిగా, ఉచిత విద్య, రాజకీయ సేవా రంగాలలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. విద్యార్థుల ప్రగతి, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు నిరంతరం తపించే ఉమా అని అన్నారు.కార్యక్రమంలో మున్నా, అలిపిర పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025 కు సంబంధించి శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్‌బాష బిఎల్వోలతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈడీటీ మునీంద్ర, వంశీకృష్ణ, సూపర్వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

భారీ వర్షానికి నేల పాలైన కాకర పంట

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శుక్రవారంరాత్రి కురిసిన భారీ వర్షానికి గుమ్మేపల్లి గ్రామానికి చెందిన రైతు బొల్ల సుదర్శన్ రెండు ఎకరాల్లో సాగు చేస్తున్నకాకర పంట పూర్తిగా నేలమట్ట మైంది రైతుకు దాదాపుగా రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.అప్పులు చేసి కుప్పలుపోసి పంటను సాగు చేశానని, తీరా పంట చేతికొచ్చే సమయంలో గాలి వాన బీభత్సానికి ప్రకృతి కోపానికి బలైపోయి పూర్తిగా నష్టపోయానన్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

స్పెషల్ సబ్ జైల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం గుత్తి ప్రత్యేక సబ్ జైలు ఆధ్వర్యంలో సబ్ జైలర్ మహేశ్వరుడు అధ్యక్షతన జరిగిన ఉచిత వైద్యశిబిరం ప్రత్యేక స్పెషల్ జైలు ప్రాంగణం ఎదుట శనివారం జిల్లాన్యాయశాఖ జిల్లా ఆరో అదనపు జిల్లా జడ్జి శ్రీహరి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. జిల్లా ఆరో అదనపు జడ్జి శ్రీహరి మాట్లాడు తూ ప్రతి మనిషి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రక్త, మధుమేహ, బిపి, ఈసీజీ తదితర ఉచిత పరీక్షలను ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సవేరా హాస్పిటల్స్ డా. రామ్ కుమార్, మేనేజర్ రమేష్, సబ్ జైలు సిబ్బంది రాధాకృష్ణారెడ్డి,సుబ్బయ్య,మస్తాన్ అడ్వకేట్ గంగాధర కుమార్, కోర్టు సిబ్బంది సాధిక్, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, కళాకారుడు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు పంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ నందు టవర్ క్లాక్ మరియు కవిత హోటల్ సర్కిల్ గుంతకల్లు రోడ్డు ప్రధాన కూడలి నందు వాహన రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందిగా ఉన్నదని పంచాయతీ కార్యదర్శి కి ప్రజలు ఫిర్యాదు చేయడంతో గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ శనివారం వెంటనే స్పందించి తోపుడు బండ్లు ఆకుకూరలు అమ్మే వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా నియంత్రిం చేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పంచాయతీ సిబ్బంది ద్వారా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీసులు విఫలం కావడంతో పంచాయతీ సిబ్బందిని నియమించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

వర్షపు నీరు వృధా చెరువులకు చేరేలా చర్యలు తీసుకోండి-ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

విశాలాంధ్ర-శింగనమల: (పుట్లూరు)భారీవర్షం కారణంగా వర్షపునీరు వృదాకాకుండాపుట్లూరు,కోమటికుంట్ల,గరుగుచింతలపల్లి చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హెల్సీ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు.ఈసందర్భంగా వరదనీరు వృధాగా వెళుతుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా వున్న నేపథ్యంలో పలుచోట్ల కాలువలు గండి పడ్డాయని వాటిని పూడ్చి చెరువులకు నీరు చేరేలా చూడాలన్నారు.గ్రామంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న పాఠశాల భవనంలోకి వర్షపునీరు చేరడంతో పాఠశాలలోని పలు రికార్డులు పూర్తిగా తడిసిపోయి ఉండడాన్నిగమనించి,తాత్కాలికంగా విద్యార్థులకు ప్రభుత్వ భవనాల్లో వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా పలు ఇళ్లలోకి వరదనీరు చేరి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు అన్నీ పాడై పోవడంతో వారికి నిత్యావసర సరుకులు అందజేసి ప్రభుత్వ సాయం కోసం నివేదికలు పంపాలని తహశీల్దార్ ను ఆదేశించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాలకు దెబ్బతిన్న పంటలను గుర్తించాలని తెలియజేసారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఆర్ డబ్ల్యు,ఎస్,ఏ,ఈ ఎం.ఈ.ఓ.,హెల్సీ ఏఈ, ఆర్.ఐ, సచివాలయ ఉద్యోగులు,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టాప్ డయోరియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనాహాల్ : కొలగనహళ్ళిలో శనివారం స్టాప్‌డయేరియా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన ర్యాలీ చేపట్టారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుందున నీటి కలుషితంతో డయేరియా, జలుబు,దగ్గు, వైరల్‌జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,నీటిని కాచి చల్లార్చి తాగాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేయాలని అప్పుడే వండిన వేడి ఆహార పదార్థాలు తినాలని, జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణాలు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశా గిరిజలు పాల్గొన్నారు.

ఘనంగా సీఐ వెంకటరమణకు సన్మానం

విశాలాంధ్ర-డీ హిరేహాల్ : మండలం పోలీస్ స్టేషన్ నందు శనివారం టిడిపి నాయకులు సీఐ వెంకటరమణ కు ఘనంగా సన్మానించారుపూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు.సిఐ వెంకటరమణ మాట్లాడుతూ అందరూ మండలంలో శాంతిభద్రతన కాపాడుకోవాలని అనవసరమైన గొడవలు చేసుకోకూడదని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, తనకు విషయం తెలపాలని ఆయన తెలిపారు. మండల సీనియర్‌నాయకులు నాగల్లి రాజు. శ్రీరాములు ఎంపిటిసి మల్లికార్జున, అమలాపురం సోమనగౌడ, మాజీ సర్పంచు వెంకటేష్, మలికేతి యువ నాయకుడు తాయప్ప, బడగల బసవరాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 18వ తేదీ ఆదివారం వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామంలో రైతు కుటుంబాలకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఈ శిబిరాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్వి ప్రసాద్ కంటి వైద్యబృందం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొట్టిపాడు ప్రజలతో పాటు మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కంటి సమస్యలను నివారించుకోవాలని నాగమల్లి ఓబులేసు తెలిపారు.

రైతులకు విత్తనాలు-మందులు రాయితీతో అందించాలి

విశాలాంధ్ర-శింగనమల: రైతులకు సకాలంలో విత్తనాలు క్రిమిసంహారక మందులు సబ్సిడీతో అందించాలని బీజేపీ నియోజకవర్గం కో-కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు,శింగనమల నియోజవర్గంలో అన్ని మండలాల్లో భారీగావర్షం కురిసిందని,వంకలు వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు అంతర పంటలు వేసుకోవడానికి,వందశాతం సబ్సిడీతో విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు,బిందు సేద్యం కొరకు డ్రిప్పు పరికరాలు 90శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వాలని, రైతులకు కావాల్సిన పనిముట్లు,వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని రైతులు రెండు సంవత్సరాలుగా పంటలు పండక, వర్షాలు రాక, వేసిన, పంటలు ఎండి, రైతు నష్టపోవడమే తప్ప రైతుకు ఎటువంటి ఆదాయం రెండేళ్లుగాలేదని, దేశంలో 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు, దేశానికి రైతు వెన్నెముకలాంటివాడని, దేశానికి సగం ఆదాయం రైతుల వల్లనే వస్తున్నదన్నారు, రైతుకు 100శాతం సబ్సిడీలో అంతర పంట వేసుకోవడానికి మొక్కజొన్న, జొన్న ఆముదం, కంది, పెసర, ప్రొద్దుతిరుగుడు, రాగి, మినిములు, విత్తనాలు రైతులకు ఇవ్వాలనిడిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు కపటం దామోదర్, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి ప్రకాష్, పుట్లూరు మండల ఉపాధ్యక్షుడు రాంరెడ్డి నర్సింహారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పై అత్యాచారం- హత్యకు నిరసనగా వైద్యులు ఆందోళన

- వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులను ఉరితీయాలి
- జూనియర్ డాక్టర్ కుటుంబాన్ని ప్రభుత్వాలే ఆదుకోవాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కలకత్తా రాష్ట్రంలో జరిగిన ఘటనకు నిరసనగా కళ్యాణదుర్గంలో ర్యాలీ రాస్తారోక శనివారం నిర్వహించారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, డా.రాజేష్ ఆధ్వర్యంలో వందలాదిమంది వైద్యసిబ్బంది, ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆరోగ్య కేంద్రం నుంచి టీ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ప్రాణాలు పోసే డాక్టర్లుకు రక్షణ కరువైందని, డ్యూటీలోని డాక్టరుపై సామూహిక మానభంగం హత్య చేసిన దుండగులను ఉరిశిక్ష వేయాలన్నారు.పాలక ప్రభుత్వాలు ఇలాంటి పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులను తక్షణం నిందితులను గుర్తియ్యాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, వందలాది మంది వైద్య సిబ్బంది, వినియోగదారుల రాష్ట్ర కార్యదర్శి చెల్లా కిషోర్ చౌదరి, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనంతపురం: కలకత్తాలోని ఆర్‌జికెఏఆర్

మెడికల్‌కాలేజీలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి కిరాతకంగా హత్యచేసిన ఘటనను ఖండిస్తూ ఇలాంటి ఆకృత్యాలు జరగకుండా ప్రతి ఒక్కరూ మేల్కొనాలని సూచిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా పాత ఊరులోని సిడి ఆసుపత్రి వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి పాతఊరు లోని గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సిడి ఆసుపత్రి వైద్యాధికారులు డా.నవీన్, డా.ప్రమోద్, ఆయుష్ సీనియర్ వైద్యాధికారి తిరుపతి నాయుడు. నర్సింగ్ సూపరిండెంట్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ప్రభుత్వ వైద్యశాలలో

శనివారం కలకత్తాలో జరిగిన వైద్య విద్యార్థి అత్యాచార సంఘటనపై సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు పని వేళలు ఆపి వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లప్ప, రాజేష్ మణిదీప్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ: కోల్‌కతాలో వైద్యురాలిపై

హత్యాచార ఘటనకు నిరసనగా ఉరవకొండలో శనివారం వైద్యుల ఆందోళన చేపట్టారు. వైద్య సేవలు నిలిపివేసి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ వైద్యులకు రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బంది కోసం కొత్త చట్టం తేవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు గంగాధర్,అర్జున్, వెంకటేష్ నాయక్ , సాక్షి, సాహితీ,వినీత, కుముదా, ఉరవకొండ నియోజకవర్గం ఏపీ హంస కార్యదర్శి నిమ్మల వెంకటేష్, రాఘవేంద్ర వైద్య సిబ్బంది సచివాలయ ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయదుర్గం : వైద్యురాలు మౌమీత

పశ్చిమ బెంగాల్ లోని కలకత్తాలో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ డాక్టర్ మౌమిత ను ముష్కరులు గ్యాంగ్ రేప్ చేసి విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేయడాన్ని రాయదుర్గం నియోజకవర్గంలోని ఆర్ యం పి వైద్యులు తీవ్రంగా ఖండించారు, తమ వైద్య విధులకు హాజరు కాకుండా ఆర్‌ఎంపీ డాక్టర్లు శాంతియుతంగా సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు జూనియర్ డాక్టర్ మౌమీ త కు న్యాయం జరగాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ లాంటి ఆపత్కర సమయంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎంతోమంది దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన మహిళా డాక్టర్ల పట్ల ఇంత హేయంగా ప్రవర్తించిన ముష్కర్లను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లీ తిమ్మారెడ్డి, హనుమంతరెడ్డి, రఘు అబూబాక్కర్,బిజి స్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: వైద్యలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సి.హెచ్.సి,వైద్యులు, సిబ్బంది శనివారం ఆందోళననిర్వహించారు, కలకత్తా ఆర్.కె.జి. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనను ఖండిస్తూ, వైద్యల పై దాడులు, హత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిహెచ్సి

నుండి బస్టాండ్,పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ, మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళావైద్యులు, సిబ్బందికి ప్రభుత్వమే పూర్తి రక్షణ కల్పించాలన్నారు. వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని పై హత్యాచారాన్ని అన్ని మహిళా, ప్రజా సంఘాలు ఖండించాలని, బాధ్యులు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకేసులో దాడికి పాల్పడిన వారిని బహిరంగా కఠినంగా శిక్షించి, మహిళలపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అత్యాచారంలో ప్రాణాలు కోల్పోయిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పెనుకొండ : జూనియర్ వైద్యురాలు మౌమితపై అత్యాచారం జరిగిన సంఘటనపై బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పెనుకొండలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ , కృష్ణదేవరాయ సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు శాంతి ర్యాలీ చేసి నిరసన తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18, ఆగస్టు 2024

పెనుకొండలో ప్రెస్ క్లబ్ నిర్మిస్తాం-మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో శనివారం తెలుగుదేశంపార్టీకార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని బీసీసంక్షేమ, చేనేత, జౌళి శాఖమంత్రి సవిత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి విలేక రులతో మాట్లాడూతు తాను కష్టకాలంలో ఉన్నపుడు నావెంట నడిచారని, నాడు నాకు ఏసమస్య వచ్చిన నావెంట ఉండి, ఏఅనుమానం వచ్చిన తనకు ఆ అనుమానంపై నివృత్తి చేసారని, అప్పటికి, ఇప్పటికి, ఎప్పటికి నేనూ మీమనిషేనని, ఏకష్టం వచ్చిన మీవెంట ఉంటానని మంత్రి తెలిపారు. జర్నలిస్టులకు పెనుకొండలో ప్రెస్ క్లబ్ నిర్మిస్తామని, ఇళ్ళులేని వారికి ఇంటి స్థలం, జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజులు రాయితీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులకు విందు ఇచ్చి, అందరికి గిఫ్ట్ బాక్స్ అందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలను పూడ్చండి మహాప్రభో-సీపీఐ

విశాలాంధ్ర-మడకశిర: మండలంలో ఎక్కడ చూసిన రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని, ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతినిధులు మారినా మడకశిర నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి మాత్రం అధ్వానంగానే దర్శనమిస్తున్నాయని సీపీఐ కార్యదర్శి ఆర్ జి పవిత్ర తెలిపారు. ఎక్కడికెళ్లిన మంచి రోడ్లు కనబడటం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. శుక్రవారం రాత్రి కురిసిన తేలికపాటి వర్షానికే రోడ్ల మీద ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిలబడిపోవడంతో గుంతల మయంగా మారిన రోడ్లలో రోడ్ల ప్రమాదాలు తరచూ జరుగుతూ ప్రజలు ప్రాణాలు పోతున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలు ఇబ్బంది పడుతున్న ఆర్ అండ్ బి అధికారులు కాని ప్రజా ప్రతినిధులు కానీ ఎక్కడా పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి గుంతల మయంగా మారినటువంటి రోడ్లను తారు వేసి రోడ్లను బాగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాత్రి కురిసిన వర్షానికి శివాలయ దేవాలయం దగ్గర మోకాళ్ల లోతులో ఉన్నటువంటి గుంతలు కనపడకపోవడంతో బొలెరో వాహనం బోల్తా పడటం జరిగిందని, కనీసం ఇకపైన ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఐ కార్యదర్శి పవిత్ర డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకురాలు కన్యాకుమారి, ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఉమేష్ నాయక్, అశోక్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిలమత్తూర్‌రూరల్: దిగువపల్లిలో శుక్రవారం రాత్రి సీతారాం నాయక్(68) పిడుగుపాటుకు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు సీతారాం నాయక్ గ్రామ సమీపంలోని పొలంలో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడని, అతనిపొలమంత దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హయాంలో తక్కువ ధరలకే లాక్కోవడంతో ఉన్న అరకొర పొలంలో పంటలు పండిస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు.మృతుడి కుటుం బ ఆర్థికస్థితి అంతంత మాత్రమే. దీంతో ఉంటూ పోరాటం చేస్తుండేవాడన్నారు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉందన్నారు. అయితే శుక్రవారం రాత్రి పడిన భారీవర్షంలో పడిన పిడుగుపాటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. దీంతో సీతారాం నాయక్ ఇక లేరని హఠాత్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు గ్రామస్తులు.ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు ఎం.వి. రమణ సంస్మరణ సభ
జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: కామ్రేడ్ఎం.వి. రమణ సంస్మరణ సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. శనివారం ఆయన ఓప్రకటన విడుదల చేస్తూ ఆదివారం ఉదయం 10.30 గంటలకు కీర్తిశేషులు కామ్రేడ్, యం. వి. రమణ సంస్మరణసభ అనంతపురం నగరంలో లలిత కళా పరిషత్ నందు జరుగుతుందన్నారు.
ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్, కె. రామకృష్ణ హాజరవుతున్నారన్నారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్, డి. జగదీష్, పి.రామచంద్రయ్య పాల్గొంటున్నారన్నారు. సభ్యులందరూ లలిత కళాపరిషత్‌కు సకాలంలో హాజరుకావాలని జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-అగళి: రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకున్న పరిస్థితిలో రైతులు తీవ్రఇబ్బందిలో ఉన్నారని, రైతులను అన్ని విధాలుగా ఆదుకుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నా తరుణంలో డీలర్లు మాత్రం ఇదే అదునుగా తీసుకొని రైతులను ఇబ్బంది పెట్టకూడదని హెచ్చరించారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా అనధికారికంగా వ్యాపారం చేసే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటూ పోలీస్ కేసు పెట్టడం జరుగుతుందన్నారు. మండలంలో 11 రైతు సేవాకేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

భారీ వర్షంతో పొంగి ప్రవహించిన వాగులు..వంకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి భారీ వర్షం రావడంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. రహదారులపై వర్షం నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో 78.2 మ్మి.మీ.వర్షపాతంనమోదయింది. ధర్మవరం, పుట్టపర్తి ప్రధాన రహదారి ఆముదాలకుంట వద్ద బ్రిడ్జి పైన నీరు ప్రవహిస్తున్నందున శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు వాహనాలు రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పెనుగొండ రోడ్డులో రైల్వేబ్రిడ్జి కింద నీరు అధికంగా చేరడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వంగపేరు, చిత్రావతి పరవళ్ళు తొక్కుతూ ప్రవహించాయి.

ఘనంగా పల్లె ఉమా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ.శే. పల్లె ఉమా జయంతి వేడుకలు ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ధర్మవరం రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు బాలాజీ విద్యా సంస్థలకు ఆమె చేసిన సేవలు మరువలేనిమన్నారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ,నాయకులు చంద్రమోహన్, ఆర్.నాగేంద్ర, బోయరాజు ,రిటైర్ట్ టీచర్ నాగేంద్ర ప్రసాద్, ఆలకుంట శ్రీనివాసులు, పెద్దన్న, కేశప్ప, తదితరులు పాల్గొన్నారు.

అమడగూరులోనూ మండల ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో సేవ చేసిన మానవతా మూర్తి, ప్రజా నాయకురాలు పల్లె ఉమా జయంతి సందర్భంగా మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామానుజుల నాయుడు పల్లె ఉమా ఘాట్ వద్దకు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించమన్నారు.

నల్లమాడ: పల్లె ఉమ జయంతి వేడుకలు శనివారం మండలం కేంద్రంలోని సత్యమ్మ దేవాలయంలో ఆపార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ శివశంకర్, నాగభూషణంనాయుడు పల్లె ఉమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం మన చెంతనే

విశాలాంధ్ర-ధర్మవరం: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం మన చెంతనే ఉంటుందని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ లో భాగంగా ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో రెండు రోజులు పాటు" స్వచ్ఛ పరిషర్ -స్వస్థ పరివార్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణ చుట్టూతా మొక్కలు, వ్యర్థాలు తొలగిస్తూ శ్రమదానం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి, కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే, మన ఆరోగ్యం మనవాళ్ళ ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అందుకే మన ఇంటి పరిశుభ్రముతో పాటు పరిసరాలు కూడా శుభ్రంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులందరూ కూడా చదువుతోపాటు ఇలాంటి సామాజిక కార్యక్రమాలను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీజీ 05:

పలు వాహనాలకు అపరాధ రుసుము విధింపు

విశాలాంధ్ర-అమడగూరు: రవాణా శాఖ పై అధికారుల ఆదేశాల మేరకు స్కూలు పిల్లలను తీసుకెళ్లే స్కూల్ బస్సులను ఆకస్మిక తనిఖీ లు చేపట్టినట్లు ఎంవీఐ వరప్రసాద్ తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా అమడగూరు మండలంలోని వివిధ పాఠశాలల బస్సులను తనిఖీ చేసి ఇరవైనాలుగు గంటల్లో దాదాపు 15 నుండి ఇరవై వాహనాల మీద కేసులు నమోదు చేసి జరిమానా విధించామని ఎంవీఐ తెలిపారు. వాహనాలలో డ్రైవర్లకు లైసెన్స్ లేనివి, ప్రభుత్వ రోడ్డు టాక్స్ కట్టనివి, పిల్లలను అధికంగా తీసుకుపోయే వాహనాల మీద కేసులు నమోదు చేసామన్నారు. వాహనదారుల తో ఎంవీఐ వరప్రసాద్, ఏఎంవీఐ రాజేష్ లు మాట్లాడుతూ వాహనదారులకు,వాహనాల కు తప్పనిసరిగా సరైన రికార్డులు ఉండాలన్నారు. అధిక లోడు తో ప్రయాణం మే కాక మద్యం సేవించి వాహనం నడిపి మీ కుటుంబాలకు తీరని అన్యాయం జరగడమే కాక వారిని దిక్కులేని వారిని చేయద్దఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సిబ్బంది పాల్గొన్నారు.

డిఎంఎం 02:

శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలు తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈనెల 19న సాయంత్రం ఐదున్నర గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు లోక క్షేమం కొరకు, ప్రజలందరి ఆయురారోగ్యముల కొరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గొర్తి భారతీదేవి, గొర్తి సుధాకర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం ప్రజల క్షేమం కొరకు, పట్టణ అభివృద్ధి కొరకు, రైతు సంక్షేమం కొరకు ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్ష కుంకుమార్చన, లక్ష మల్లెలార్చనలు ప్రముఖ అర్చకులు జ్యోతిష్య వాస్తు పండితులు తిరుమలాచార్యులు, అనంత గోపాల కృష్ణమాచార్యుల బృందంచే

పల్లె ఉమా 62వ జయంతి వేడుకలు
పల్లె ఉమా ఘాట్ వద్ద నివాళులు అర్పించిన పల్లె కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-పుట్టపర్తి(అనంతపురం): మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి సతీమణి కీ శే.పల్లె ఉమా 62వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలోని పల్లె ఉమా సమాధి ఘాట్ వద్ద మాజీ మంత్రితో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి,అయన సతీమణి సౌభాగ్య రాణి, మనువరాలు వన్షి, మనువడు వీయాన్‌లు పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. ఉమా జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో ప్రత్యేకంగా తయారు చేసిన పల్లె ఉమా విగ్రహానికి కుటుంబ సభ్యులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ఉమా ఒక వ్యవస్థ అని కొనియాడారు. ఆమె ఆశయాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి , స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ మన్మదేశ్వర్ రెడ్డి ,సుబ్బారావు, బండి రమేష్ ,వైభవ్ ,మనోహర్ రెడ్డి ,సంతోష్ కుమార్ రెడ్డి ,అనురాగ్ ,ధనుంజయ రెడ్డి, శ్రీధర్ , రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార ఘటనకు నిరసనగా వైద్య సేవలు బంద్

విశాలాంధ్ర-గోరంట్ల: పశ్చిమ బెంగాల్లోని కోల్కత్తాలో మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల17 న 24గంటల పాటు దేశవ్యాప్తంగా నాని ఎమర్జెన్సీ మెడికల్ సేవలు అన్ని హాస్పిటల్స్‌లో నిలుపుదల చేసి నిరసన కార్యక్రమాలు ర్యాలీలకు పిలుపునిచ్చింది. దీంతో శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్లు కలసి భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి నిందితులను కఠినంగా శిక్షించాలి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి,ప్రాణం పోస్తున్న వైద్యులకు రక్షణ కల్పించాలి, ప్రాణం పోస్తున్న వైద్యులకు ప్రాణం తీస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు మరియు గాంధీ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు, మహిళల భద్రత మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఆడబిడ్డ చిరునవ్వుకు సమాన మైన ఆస్తి ఏదీ లేదని, మహిళలను పూజించే సంస్కృతి కలిగిన మనదేశంలో ఇటువంటి సంఘటనలు జరగడం దుర దృష్టం అని తెలియ జేశారు. నిందితులని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. తల్లిదండ్రులు కూడా చిన్నతనం నుంచే తమపిల్లలను చెడు అలవాట్లకు దూరంగా, క్రమశిక్షణ కలిగిన వారిగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు ప ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనోధైర్యం కోల్పోకూడదని, ఎంతటి క్లిష్టమైన పరిస్థితుల్లో అయినా తమను తాము రక్షించుకొనేలా శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ పి ఎం. సత్యనారాయణ రావు, డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ సనావుల్లా, డాక్టర్ రవితేజ, మధు, ఫణి శంకర్, తేజేశ్వర్ గౌడ్, భారతి, ప్రదీప్ రెడ్డి, దుర్గదీప్, పావని, జ్యోతి, శిరీష, ఉష, దివ్య ప్రేమ్, వేణుగోపాల్, హరి తదితరులు పాల్గొన్నారు.

వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ పదవికి తీవ్ర పోటీ.. నాయకుల ఆశీస్సులు ఎవరికి దక్కేనో..!

విశాలాంధ్ర-అగళి : రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ పదవికి తీవ్ర పోటీ నెలకొంది. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 9 మందికి పైగా పోటీలో ఉన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం కొలువు తీరినవేళ రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ లు నామినేటేడ్ పదవుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నా విషయం తెలిసిందే. మడకశిర నియోజకవర్గంలోనే వక్కాలిగులు అధిక శాతం లో వున్నారు. గత ప్రభుత్వం కూడా డాక్టర్ నళిని ని వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. నాలుగైదు డైరెక్టర్ లను సైతం మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వారిని నియమించిన విషయం తెలిసిందే. ఇందులో అగళి మండలం ఇరిగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ కు వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది ప్రధానంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులు ఉన్నా వారికే ఈ పదవి దక్కుతుందని పార్టీ శ్రేణులు చర్చించు కొంటున్నారు. ఓ సి లో వున్నా వక్కలిగా కులస్తులను 2008 సంవత్సరంలో బీసీ జాబితాలో చేర్చాలని దలవాయి కమిషనర్ సుబ్రహ్మణ్యం అగళి మండలం ఇరిగేపల్లి కి చేరుకొని అధ్యాయనం చేసిన సందర్భంలో శ్రీనివాస్ ముందున్నారని తెలిసింది. ఇరిగేపల్లి శ్రీనివాస్ కు విద్యార్థి దశ నుండే రాజకీయంగా ఎదుగుదలకు వక్కలిగా కులస్తులు పట్టణయకానహళ్లి పీఠాధిపతి శ్రీ నంజావధూత స్వామి ఆశీస్సులు కూడా ఎంతగానో కలిసొచ్చాయని పేర్కొంటున్నారు.విద్యావంతుడు రాజకీయంలోను మంచి అనుభవం వున్నా వ్యక్తిగా పేరుంది. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామికి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అత్యంత సన్నిహితంగా మెలుగుతు వస్తున్నారు. ఇకపోతే రోళ్ల మండలం మాజీ జడ్పీటీసీ ప్రస్తుత వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం. పాండురంగప్ప సైతం చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. వక్కలిగా చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో వేసి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సోమందేపల్లి ఎస్సైగా రమేష్ బాబు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల ఎస్సైగా శనివారం రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై విజయ్‌కుమార్ పుట్టపర్తి జిల్లా కేంద్రానికి వెళ్ళగా నల్లమాడ లోపనిచేస్తున్న రమేష్ బాబును సోమందేపల్లికి బదిలీ చేయడం జరిగింది. మండలంలోని పలువురు నేతలు ప్రజలు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-గోరంట్ల: వానవోలు శ్రీకస్తూరి రంగనాథ స్వామి ఆలయ జీర్ణధరణ మరియు పునర్నిర్మాణం కోసం చిన్న మొగలాయి పల్లికి చెందిన రామిరెడ్డి గారి వెంకటరామిరెడ్డి, కీ.శే.రామిరెడ్డి గారి గంగిరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి తన వంతు సహాయంగా రూ. 3,00,116 (అక్షరాల మూడు లక్షల నూట పద హారు రూపాయలు) విరాళం కమిటీ సభ్యులకి, ఆలయ పూజారికి అందజేశారు, ఆలయ పూజారి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు రామిరెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లె ఉమా చేసిన సేవలు చిరస్మయం

విశాలాంధ్ర-బుక్కపట్నం: స్వర్గీయ పల్లె ఉమా చేసిన సేవలు చిరస్మనీయమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం పల్లె ఉమా 64వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో టిడిపి నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈసందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.స్థానిక అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు నోట్ బుక్కులు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు.

అక్రమ మద్యాన్ని నశింప చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని మడకశిర రోడ్డులో 68 లక్షల విలువ చేసి అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిని నశింప చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న విలేకరులతో మాట్లాడుతూ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పోలీసులు మరియు సే బ్, పోలీసుల ద్వారా పట్టుబడిన అక్రమ మద్యం సెప్టెంబర్ 2023 నుంచి ఆగస్టు 2024 వరకు జిల్లా వ్యాప్తంగా కర్ణాటక మద్యం కేసులు10 85, లిక్కర్ 9100 లీటర్లు విలువ 62 లక్షలు, నాటు సారా కేసులు 35 , సారా లీటర్లలో 290 , కాగా వాటి విలువ 85వేలని అలాగే బెల్ట్ షాప్ నుంచి స్వాధీనం చేసుకున్న కేసులు 297, లీటర్లలో 6 30 లీటర్స్ కాగా వాటి విలువ 5, లక్షల 35వేలని అలాగే మొత్తం కేసులు 1417 కాగా మొత్తం లిక్కర్ 1001 లీటర్లు ఉండగా వాటి విలువ దాదాపు 68 లక్షల విలువ చేసి మద్యాన్ని నశింప చేశామని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలో కాపాడడంలో భాగంగా సారాయి ,గంజాయి, మత్తు పదార్థాలు, తయారు చేయడం విక్రయించడం వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ప్రజలకు కూడా పూర్తిగా అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, సీఐ యుగంధర్, ఎస్ఐ రాజేష్, మరియు ఇతర పోలీస్ స్టేషన్ నుంచి విచ్చేసిన పోలీస్ అధికారులు ఎక్సైజ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లా ఉరవకొండలోని లక్కవరం రోడ్డు గవి మఠం సమీపంలోని శ్రీ చౌడేశ్వరీదేవి తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఈనెల 20న ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. కంటి పరీక్షలను నిర్వహిస్తామని, ఇందులో బీపీ, షుగర్ తగ్గిన తర్వాత ఆపరేషన్లు చేయిచడం. ఈ ఉచిత శిబిరం రోటరీ క్లబ్- ధర్మవరం, శ్రీ చౌడేశ్వరి దేవి వీవర్స్ సంక్షేమ సంఘం-ఉరవకొండ, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనంతపురం జిల్లా వారిచే నిర్వహించబడునని తెలిపారు. కంటి వైద్య పరీక్షలతోపాటు, కంటి ఆపరేషను అవసరమైన వారిని ఉచితంగా బెంగళూరుకు తీసుకెళ్లి, ఉచిత ఆపరేషన్, కంటి అద్దాలు అందిస్తామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కంటి పరీక్షలు, ఆపరేషన్లు అవసరముకు వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు ఫోన్ నెంబర్తో శిబిరానికి రావాలని తెలిపారు. షుగరు, బీపీ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావలసి ఉంటుందని తెలిపారు. ఈ శిబిర దాతలుగా కీ.శే. ఉలిక్కిరెడ్డి జ్ఞాపకార్థం భార్య సరస్వతమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.

బాలికలు విద్యలో ఉన్నతంగా రాణించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతివిద్యార్థి క్రమశిక్షణతోకూడిన విద్యను తప్పక అభ్యసించాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టగలరని కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వేణుగోపాల్, కమిటీ సభ్యులు వేణుగోపాల్, ముఖ్యఅతిథి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, కొత్తచెరువు ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతిలత తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలికలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని, తపన, అకుంఠిత దీక్ష, అనుకున్న లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి ఈ కళాశాల నుండి కొత్తచెరువుకు బదిలీగా వెళ్లిన జ్యోతిర్లతను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, చైర్మన్ ఘనంగా సత్కరించారు.

వంతెన నిర్మాణానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పోతుల నాగేపల్లి-కన్నంపల్లి గ్రామాల మధ్య గల వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ ముఖ్య అనుచరులు పేర్కొన్నారు. నాయకులు, మంత్రి ముఖ్య అనుచరులు పోతుల నాగేపల్లికి చేరుకొని అక్కడ ప్రవహిస్తున్న వాగును సందర్శించి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతోందని, ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి వంతెన నిర్మించడం జరుగుతుందని గ్రామస్తులకు వారు తెలిపారు. హరీష్, నాయకులు చంద్రశేఖర్, సాకే ఓబులేష్ ,చంద్రమౌళి, గ్రామ పెద్ద ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అత్యాచార నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 9న రాత్రి కోల్కత్తాలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిపిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పాలక ప్రభుత్వాలు తక్షణమే శిక్షలు అమలు చేసేలా చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ వైద్య సంఘం ధర్మవరం శాఖ అధ్యక్షులు డా.జయ కుమార్, కార్యదర్శి డాక్టర్ వాసుదేవరెడ్డి, కోశాధికారి డా.మాదర్మో హన్, ఐఎంఏ రాష్ట్రశాఖ పూర్వఅధ్యక్షులు డా.ప్రసాద్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఐఎంఏ పిలుపుమేరకు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది కలసి తమ నిరసన గలాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ప్లకార్డ్స్, ఫ్లెక్సీలతో నిరసన ర్యాలీని పలు కూడళ్ల గూండా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి, వైద్యుల గలాన్ని ప్రభుత్వానికి వినిపించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు డా.సుబ్బారావు, డా.నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి ఏపీజీడిఏ డా.అసోసియేషన్ డిప్యూటీ డి ఎం హెచ్ఓ సెల్వియాసల్మాన్, డా.నజీర్, డా.వెంకటేశులు, డా.వైష్ణవి,డా. సురేఖ, డా.అనిల, డా. వివేక్, ఐడిఏ ధర్మవరం డాక్టర్స్ అసోసియేషన్ డా.విక్రమ్, డా.అజయ్‌బాబు, డా.సోనియా, ఏపీ ఎన్ఏ అసోసియేషన్ సిస్టర్ నిర్మల, ఐపిఏ అసోసియేషన్ వెంకటరమణ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సేవాసంఘానికి పలువురు రాజీనామా

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక తొగట వీర క్షత్రియ సేవా సంఘంలో పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తున్న బండారు ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి శంకర యుగంధర్‌ల పదవీకాలం ముగియడంతోనే తాము రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ రాజీనామాను కార్యవర్గ సభ్యులు ఆమోద పరుస్తూ, నూతన కమిటీ కొరకు ఆసక్తిగా గల తొగట వీర క్షత్రియ కులస్తులు ఎవరైనా సరే అధ్యక్ష పదవిని స్వీకరించాలని వారు తెలిపారు.

పల్లె ఉమా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీబాలాజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ కీ.శే. పల్లె ఉమా 64వ జయంతి వేడుకలు స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల అండ్ శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ ముసలిరెడ్డి, అధ్యాపకులు, కళాశాల విద్యార్థుల మధ్య జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఉమా చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ముసలిరెడ్డి మాట్లాడుతూ పల్లె ఉమా విద్యాసంస్థల అభివృద్ధిలో ఎంతో కృషి ఎనలేనిదన్నారు.విద్యార్థులకు అండగా ఉంటూ చదువును అభ్యసింప చేయడం జరిగిందన్నారు. గొట్లూరు వృద్ధా అనాధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు చంద్ర కళాశాల ప్రిన్సిపాలకు కృతజ్ఞతలను తెలిపారు.

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలి సహకారంతో ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు విజయవంతం చేయాలని యోగా ఆర్గనైజర్ పి. నరసింహులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈవేడుకలు వివేకానంద యోగా కేంద్రం, ఆధ్యాత్మిక యోగా కేంద్రం వారి ఆధ్వర్యంలో, సాంస్కృతిక మంత్రి వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గురుజీ నటరాజ కృష్ణమూర్తి, మాస్టర్ కీర్తన వారిచే కూచిపూడి కళా కేంద్రం వారి భరతనాట్యము, కొత్తపేట మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయి కోలాట బృందం, గాంధీనగర్ మున్సిపల్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.వివేకానంద యోగా కేంద్రం సాధకులు పలు ప్రదర్శనలను నిర్వహిస్తారని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 18, ఆగస్టు 2024

అత్యాచారం చేసిన నిందుతులను వెంటనే ఉరి తీయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: వైద్య విద్యార్థినిల పట్ల రక్షణ కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఏఐవైఎఫ్ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కొత్రెష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంజినేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌కోలకత్తా నగరంలో ఆర్. జికార్ వైద్య కళాశాలలో ఈనెల 9న రాత్రి విధుల్లోని శిక్షణ వైద్య విద్యార్థినిపై లైంగికంగా దాడిచేసి అత్యాచారం చేసి మెడ ఎముకులు విరిచి శరీరంపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి చంపడం జరిగిందన్నారు.కానీ ఇంతవరకు నిందితులు ఎంతమంది దాడి చేశారన్న పూర్తి ఆధారాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ యంత్రాంతం బయట పెట్టకుండా నిందితులను తప్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా వైద్యులు,ప్రజాసంఘాలు, ప్రజలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు ముక్తకంఠంగా అత్యాచారం చేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నా..కేంద్ర మహిళా కమిషన్ సైతం ఎలాంటి చర్యలు చేపట్టకుండా కేవలం ఆదేశాలకు మాత్రమే పరిమితమవడం ఎంత వరకు సమంజసమని సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు.భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు అవుతున్న ఇప్పటివరకు ఆ భరతమాత బిడ్డలపై లైంగిక దాడులు అత్యాచారాలు ఆగడం లేదు. కేంద్ర ప్రభుత్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయి కోల్‌కత్త ఘటనపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి, ఆర్‌జీకార్ ప్రిన్సిపాల్‌పై కూడా క్రిమినల్ కేసు నమోదు చేసి, వైద్య విద్యార్థులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసీ చంపిన చోటా కొంతమంది రౌడీ ముకలు ఆధారాలను మాయం చేయాలని చూసే సందర్భంలో అక్కడ స్థానిక హాస్పిటల్ విద్యార్థులు వైద్య విద్యార్థినికి న్యాయం నిరసన తెలియజేస్తుంటే వారిపైన రౌడీలు మూకుముడిగా దాడులు చేసి వందలమంది శిక్షణ పొందుతున్న వైద్య విద్యార్థులపై దాడులకు పాల్పడ్డారన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు వారిని వదిలేసి పారిపోవడంలో ఆంతర్యమేంటని ఆరాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఆ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాల్సింది పోయి సాక్ష్యత్ ఆమే నిరసన తెలియజేస్తుంది ఇక న్యాయం చేసేది ఎవరు? చర్యలు తీసుకునేది ఎవరు? అంటూ ఇలా రకరకాల అనుమానాలతో దేశంమొత్తం ఆందోళన చేపడుతుందన్నారు.అసలు నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని సీపీఐ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాలకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోసీపీఐ, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,నాయకులు గురుస్వామి,తిప్పేస్వామి, నర్సింహులు, దుర్గన్న, నాగరాజు, కుమార్, దినకర్, మాధవ్, జావీద్, అసిఫ్, యోగేంద్ర, ఇషాక్, భాను, మధు, సచిన్ వలి, వీరేష్, రాజు, విఠల్, హరి , మహమ్మద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యములో శాంతి ర్యాలి

విశాలాంధ్ర-పెనుకొండ : బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ మౌమిత పై హత్యాచారం జరిగిన సంఘటన పై బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ , కృష్ణదేవరాయ సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు శాంతి ర్యాలీ చేయడం జరిగినది, ఈ కార్యక్రమ%శీ%లో బహుజన చైతన్య వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజములో మహిళల మీద జరుగుతున్న దాడులు మరియు హత్యలు చాలా దారుణంగా ఉన్నాయి.కావున మౌమిక కుటుంబానికి న్యాయం చేసే వరకు వివిధ రూపాలలో మా యొక్క నిరసలు తెలుపుతాం,జూనియర్ డాక్టర్ మౌమిత కుటుంబానికి న్యాయం జరిగేలా పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తాం"మని తెలిపారు. ఈ కార్యక్రమములో వెంకటేష్, రొద్దం బాబు, రవికుమార్,నరసింహులు, నరసింహులు, హనుమంతు నాయక్, కొల్లప్పా ,నాగరాజు, చల్లాపల్లి ఈశ్వర్, హనుమంతు, శశి,ధను, యాండ్రస్, చిన్న ఆంజినప్ప మరియు సభ్యులు మరియు తది తరులు పాల్గొన్నారు..

ఆలయ నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని వాన వోలు శ్రీ కస్తూరి రంగనాథ స్వామి దేవాలయం జీర్ణధరణ మరియు పునర్నిర్మాణం కోసం చిన్న మొగలాయి పల్లి వాస్తవ్యులైన రామిరెడ్డి గారి వెంకటరామిరెడ్డి మరియు కీర్తిశేషులైన రామిరెడ్డి గారి గంగిరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి తన వంతు సహాయంగా రూ. 300116(అక్షరాల మూడు లక్షల నూట పద హారు రూపాయలు) విరాళం కమిటీ సభ్యులకి, ఆలయ పూజారికి అందజేశారు, ఆలయ పూజారి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు రామిరెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తహశీల్దార్ ను సన్మానించిన డీలర్లు

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని అన్ని రేషన్ షాప్ డీలర్లు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కర్ణాకర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు డీలర్లు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి అందించే నిత్యవసర సరుకులను ప్రజలకు అందించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాం భూపాల్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్, వీఆర్వోలు త్యాగరాజుస్వామి, నరసింహమూర్తి, డీలర్లు జనార్ధన్, రామకృష్ణ, మూడ్లప్ప, భూతరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలంటూ మంత్రికి విన్నవించిన రైతు సంఘం

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో అతివృష్టి అనావృష్టి కారణంగా రెండేళ్లుగా రైతులు తీవ్రమైన కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు మధుసూదన్, నాయకులు శివారెడ్డి పోతలయ్య తదితరులు విజ్ఞప్తి చేశారు. శనివారం మంత్రి కేశవ్‌ను కలిసి జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌లో 28 మండలాలను రబీలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ నిధులు విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాలోకి జమ చేయాలన్నారు. అంతేకాకుండా 2023 ఖరీఫ్, రబీలో పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు పంటల భీమా ప్రకటించాలన్నారు. కరువు నివారణకు ప్రత్యేక నిధులు ప్రకటించాలని పంటల బీమా పథకం ప్రభుత్వమే నిర్వహించి, దిగుబడి ఆధారిత బీమా అమలు చేయాలన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు 100% సబ్సిడీతో విత్తనాలు ఎరువులను ప్రభుత్వం అందించాలన్నారు. డ్రిప్పు స్పింకర్లపై జీఎస్టీ రద్దు చేయాలని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతిఎకరాకు సాగునీరు ఇవ్వాలని వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే జీవో నెంబర్ 22 రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, సుబ్బయ్య,నాగేంద్ర పాల్గొన్నారు.

అత్యాచార ఘటనకు నిరసనగా వైద్య సేవలు నిలిపివేత

నిందితులను కఠినంగా శిక్షించాలి-గోరంట్లలో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-గోరంట్ల: పశ్చిమ బెంగాల్లోని కోల్కత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 17 న 24గంటల పాటు దేశవ్యాప్తంగా నాని ఎమర్జెన్సీ మెడికల్ సేవలను అన్ని హాస్పిటల్స్‌లో నిలుపుదల చేసి నిరసన కార్యక్రమాలు ర్యాలీలకు పిలుపునిచ్చింది. దీంతో శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్లు కలసి భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి నిందితులను కఠినంగా శిక్షించాలి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి,ప్రాణం పోస్తున్న వైద్యులకు రక్షణ కల్పించాలి, ప్రాణం పోస్తున్న వైద్యులకు ప్రాణం తీస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు మరియు గాంధీ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు, మహిళల భద్రత మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఆడబిడ్డ చిరునవ్వుకు సమానమైన ఆస్తి ఏదీ లేదని, మహిళలను పూజించే సంస్కృతి కలిగిన మనదేశంలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టం అని తెలియజేశారు. నిందితులని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. తల్లిదండ్రులు కూడా చిన్నతనం నుంచే తమపిల్లలను చెడు అలవాట్లకు దూరంగా, క్రమశిక్షణ కలిగిన వారిగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు ప ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనోధైర్యం కోల్పోకూడదని, ఎంతటి క్లిష్టమైన పరిస్థితుల్లో అయినా తమను తాము రక్షించుకొనేలా శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ పి ఎం. సత్యనారాయణ రావు, డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ సనావుల్లా, డాక్టర్ రవితేజ, మధు, ఫణి శంకర్, తేజేశ్వర్ గౌడ్, భారతి, ప్రదీప్ రెడ్డి, దుర్గదీప్, పావని, జ్యోతి, శిరీష, ఉష, దివ్య ప్రేమ్, వేణుగోపాల్, హరి తదితరులు పాల్గొన్నారు.

పల్లె ఉమా సేవలు చిరస్మయం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి స్వర్గీయ పల్లె ఉమా చేసిన సేవలు చిరస్మనీయమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం పల్లె ఉమా64వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో టిడిపి నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. సందర్భంగా పళ్ళ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక అంగన్వాడి సెంటర్ నందు పిల్లలకు నోట్ బుక్కులు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, మాజీ సర్పంచ్ యశోద, నాయకులు లావణ్య గౌడ్,సుబ్బారెడ్డి, గంగాధర్, సయ్యద్ భాష,మీసాల మురళి, మంజు, సుధీర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి ఎస్సైగా రమేష్‌బాబు

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండల ఎస్సైగా శనివారం రమేష్ బాబు బాధితులు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై విజయ్ కుమార్ పుట్టపర్తి జిల్లా కేంద్రానికి వెళ్ళగా నల్లమాడ లో పనిచేస్తున్న రమేష్ బాబును సోమందేపల్లికి బదిలీ చేయడం జరిగింది. మండలంలోని పలువురు నేతలు ప్రజలు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ వాల్మీకుల ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర-అగళి : మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ కొల్లాపూరి మహాలక్ష్మి దేవాలయంలో నియోజకవర్గ వాల్మీకి కుల బాంధవుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దంపతులను, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణం వాల్మీకి సంఘం నాయకులు మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వాల్మీకి సేవాసంఘం వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోద్దంలో కేరళ వరద బాధితుల సహాయనిధి...!

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రంలో శనివారం కేరళ వరద బాధిత సహాయతం రైతు సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో కేరళ వరద బాధిత సహాయార్థం వివిధ చిరు వ్యాపారులు నుండి దుఖానా దారుల ద్వారా దాదాపు 7వేల రూపాయలు విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఫక్రుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నర్సంపల్లి ఆంజనేయులు, కోగిర నారాయణ, భూ సాధన పోరాట కమిటీ సభ్యులు చిన్న అంజనేయులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ తిప్పన తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర గేటు నిర్మాణంలో మంత్రి కృషి అభినందనీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: తుంగభద్ర జలాశయం 19వ గెటు బిగించడానికి విశేష కృషి చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు రైతుల తరపున జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉరవకొండదలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం రైతుల పాలిట మంత్రి ఆపద్బాంధవుడు అయ్యారని తెలిపారు.గేటు కొట్టుకుపోయిన క్షణం నుంచి గేట్ల అనుభవజ్ఞుడు కన్నయ్య నాయుడు రంగంలోకి దించి వాళ్ళ ఐడియాను ఆచరణలోకి తీసుకుని రోజు ఫోన్లో కాంటాక్ట్ చేస్తూ వెన్నుదండగా ఉంటూ విశేష కృషి చేశారని ప్రశంసించారు. రాష్ట్రానికి మంత్రి లైన కూడా తన నియోజకవర్గపు రైతుల బాధలను తన బాధగా అనుకుని నిద్రాహారాలు మాని ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతు సోదరులకు తీపి కబురున్ను కేశవ్ తెలియజేశారని ఎడతెరపి లేని వర్షాలు వస్తూ ఉన్నా కూడా తాత్కాలిక గేటు బిగించడంలో విజయం సాధించామని,మన ఆంధ్రుడు ఇంజనీరు శ్రీ కన్నయ్య నాయుడు రెండు రాష్ట్రాల హీరో అయ్యారని కన్నయ్య నాయుడి అనుభవమే కాపాడిందని రైతులు తరపున మరియు జై కిసాన్ ఫౌండేషన్ తరపున శ్రీకన్నయ్య నాయుడుకు సహకారం అందించిన మంత్రులకు, రాష్ట్ర నాయకత్వానికి,గేటు అమర్చటానికి విశేష కృషి చేసిన ఇంజనీర్ల బృందానికి, కార్మికులకు నాగమల్లి ఓబులేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

రామాంజనేయులు మృతి వైసీపీకి తీరని లోటు-ఆలూరు సాంబశివారెడ్డి

విశాలాంధ్ర-శింగనమల : నిదనవాడకు చెందిన వైసీపీ నాయకుడు యం. రామాంజనేయులు మృతి పార్టీకి తీరనిలోటని అనంతపురం వైసీపీ నేత మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిదనవాడ గ్రామం రాచేపల్లి పంచాయతీ ఎంపీటీసీ భర్త యం. రామాంజనేయులు 40 శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసు కున్న సాంబశివారెడ్డి నిదనవాడ కెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉందని భరోసా కల్పించారు.

స్కిల్‌హబ్ కోర్సులకు...

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ కోర్సులకు ట్రైనర్స్ ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ, ఎమ్మెస్సీ, బీఎస్సీ కంప్యూటర్, ఎం కాం,బీకాం కంప్యూటర్, ఎంటెక్,బీటెక్ అర్హత ఉండాలని సర్వేయర్ కోరుకు ఈ నెల19 లోపు తమ సర్టిఫికెట్లతో కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

లక్ష తులసి దళాల అలంకరణలో శ్రీ అంజన్న

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి లక్ష తులసి దళాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం రెండోశనివారం సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు, పూజలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజ నిర్వహించి లక్ష తులసిదళాలతో స్వామివారిని అలంకరించి నైవేద్యం సమర్పించిన అనంతరం మహా మంగళహారతి ఇచ్చారు. శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా ఆంధ్రకర్ణాటక ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

ఉరవకొండ: పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి పూజలో...

విశాలాంధ్ర-గుడిబండ : మండలం పరిధిలోని పి.సి.గిరి గ్రామంలోని తెదేపా నాయకులు స్వామివారికి ఆకుపూజ, అభిషేకం, నైవేద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు ఎం.ఎస్.రాజు ఉమాదేవి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయిత్ అధ్యక్షులు దుర్గేష్, కార్యదర్శి ప్రకాష్, క్లస్టర్ ఇంఛార్జిలు లక్ష్మీనరసప్ప, జయరామప్ప, స్కూల్ అసిస్టెంట్ శ్రీకాంత్, తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.